RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
మంగళవారం । 14 । జూలై । 2026

# అమరుల స్థూప స్థలాన్ని కాపాడండి

## ఆర్.డి.ఓ, మున్సిపల్ కమిషనర్లకు సాధన కమిటీ వినతి

హుస్నాబాద్:జులై 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)



హుస్నాబాద్‌లోని అమరుల స్థూప స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడి,అక్కడ అమరుల స్మృతి వనం నిర్మించాల ని డిమాండ్ చేస్తూ హుస్నాబా ద్ అమరుల స్థూప స్థల సాధన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు హుస్నా బాద్ ఆర్‌డీవోకు,మున్సిపల్ కమిషనర్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు. ఆర్‌డీవోకు ఇచ్చిన వినతి పత్రంలో ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ రిఫార్మ్స్ సీలింగ్ యాక్ట్ 1973 ప్రకారం సర్వే నెంబర్ 1189, 275లలో అదనపు భూమి కేటాయింపులపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఆ సర్వే నెంబర్లలోని మొత్తం భూమి ఎంత,అందులో సీలింగ్ భూమి ఎంత,పేదలకు ఎంత ఇచ్చారు,వాటి హద్దులు ఏమిటి,సీలింగ్ భూమి తిరిగి మళ్లీ భూయాజమానికి ఎట్లా మారింది అనే విషయాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి,ఆ స్థలాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా,సర్వే నెంబర్ 1189/బిలో ముత్తినేని రాజేశ్వర్ రెడ్డి స్థూపం ముం దు వివాదాస్పద స్థలంలో అక్రమ గృహ నిర్మాణం చేపట్టడంపై మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.గతంలో అభ్యంతరా ల వల్ల మున్సిపాలిటీ మొదటి నోటీసు ఇచ్చిన విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లగా,త్వరలోనే రెండవ నోటీసు ఇచ్చి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ కవ్వ లక్ష్మిరెడ్డి,కో చైర్మన్లు గడిపే మల్లేష్,ఎండీ అన్వర్,గాదెపాక రవీందర్, ముక్కెర సంపత్ కుమార్, గన్నెబోయిన రాజేశం,ప్రధాన కార్యదర్శి మేకల వీరన్న యాదవ్,కార్యదర్శులు గూడ పద్మ,బండి పుష్ప,గజవెల్లి మురళి,పెట్టెం కుమారస్వామి, నాంపల్లి సమ్మయ్య,పెద్ది నిర్మల,పూదరి రవీందర్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, జనగామ రాజకుమార్, గంబీరపు మధు,వేల్పుల రాజు,పశ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్,అబ్బరబోయిన రవి, అలుమల్ల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టరేట్‌ను అన్ని హంగులతో సిద్ధం చేయాలి

## - మిగిలిన పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశం




కరీంనగర్, జూలై 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)

కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇంకా మిగిలి ఉన్న నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, కలెక్టరేట్‌ను పూర్తిస్థాయి లో అందుబాటులోకి తీసుకు రావాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో నూతనంగా నిర్మించిన హెలిప్యాడ్‌ను కలెక్టర్ పరిశీలించారు. హెలిప్యాడ్ పరిసరాల్లో విస్తృతంగా గ్రీనరీ అభివృద్ధి చేసి,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.నూతన కలెక్టరేట్ భవనంలో నీటి సరఫరా,డ్రైనేజీ,విద్యు త్ లైటింగ్,సానిటేషన్ తదితర మౌలిక సదుపాయా ల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా గేట్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను నాణ్య తతో,నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.పాత కలెక్టరేట్ భవనానికి అవసరమైన రినోవేషన్ పనులను కూడా వెంటనే ప్రారంభించి,అత్య వసర మరమ్మతులను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని సూచించారు. నూతన కలెక్టరేట్‌ను అన్ని సౌకర్యాలతో,ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేయాలని అధికారుల కు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి,డీఆర్‌ఓ స్వామి,ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నరసింహాచారి, తహసీల్దార్లు సుధాకర్, రాజేష్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలోని ఇతర మైన్లను సింగరేణికి కేటాయించాలి

## టీయుసీఐ బృందం నుంచి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి

## కాంట్రాక్టు, అధికారుల సమస్యలు, ఇల్లందు రైలు పునరుద్ధరించాలని విజ్ఞప్తి

కొత్తగూడెం సింగరేణి, (తెలంగాణ వాణి)



ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టియూసిఐ పి ప్రతినిధి బృందం సోమవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగావరపు కిషన్ రెడ్డిని కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేసింది.సింగరేణి భరోసా పేరుతో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన భేటీలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి పి. సతీష్, ఏరియా కార్యదర్శి వై. గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడిచర్ల-2 బొగ్గు బ్లాకును సింగరేణికి కేటాయించినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో ఉన్న మిగతా క్యాప్టివ్ మైన్లను కూడా సింగరేణికి కేటాయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.సింగరేణిలో 2400 మంది అధికారులు పీ ఆర్ పీ చెల్లింపు కోసం గత 16 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని, వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా సంస్థలో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు గత 9 సంవత్సరాలుగా వేతన సవరణ లేక, చట్టబద్ధ హక్కులు అమలు కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.చరిత్ర కలిగిన ఇల్లందు పట్టణానికి పూసపల్లి మైన్ త్వరగా అనుమతులు ఇప్పించాలని, 2006 నుంచి రద్దు చేసిన ఇల్లందు రైలు సేవలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. రైలు రద్దుతో ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు ఖమ్మం, మహబూబాబాద్ వెళ్లి రైలు ఎక్కాల్సి వస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.వినతిపత్రాన్ని స్వీకరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో 100 శాతం రాయితీ కల్పించాలి

## - జర్నలిస్టుల సక్షేమ సంఘం (జెఎస్ఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్‌జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

పెద్దపల్లి:జులై 13 (తెలంగాణ వాణి)



జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ ప్రైవేటు విద్యా సంస్థల 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలని జర్నలిస్టుల సంక్షేమ సంఘం( జె ఎస్ ఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జర్నలి స్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మాన సాని కృష్ణారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బందెల రాజ శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రం లో వివిధ పత్రికలు,ఎలక్ట్రాన్ మీడియా సంస్థల్లో పని చేస్తున్న జర్నలిస్టులు వారి వారి వృత్తిలో చాలీచాలని వేతనాలతో జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం ప్రభు త్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ వారధి లాగా పనిచేస్తున్నారని అన్నారు. అటువంటి జర్న లిస్టుల పిల్లలకు రాష్ట్ర ప్రభు త్వం ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలని, అందుకు పెద్దపెల్లి జిల్లాలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ 100 శాతం కల్పించేందుకు విద్యాశాఖకు ఆదేశాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.ఇదే విషయంపై ఇప్పటికే జె (జె ఎస్ ఎస్) ఆధ్వర్యంలో కలెక్టర్ కు విన్నవించినప్పటికీ ఎటువంటి స్పందన లేదని దీనిపై వెంటనే స్పందించి విద్యాశాఖకు ఆదేశించాలని కోరారు. అదేవిధంగా ఇప్పటికే విద్యా సంస్థలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు జర్నలిస్టుల పిల్లలను ఫీజులు అడుగుతు న్నారని,దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ కల్పించాలని విద్యాసంస్థలకు ఉత్తర్వులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.అందుకు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష సానుకూలంగా స్పందించి ఈ విషయంపై విద్యాశాఖ అధికారితో చర్చించి త్వరలో నే ఉత్తర్వులు జారీ చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా అధ్య క్షులు ఎన్నంపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వద్నాల తిరుపతి,తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# చిన్న వయసులోనే విశిష్ట సాహిత్య ప్రతిభ

## వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు పొందిన నవోదయ విద్యార్థి వర్షిత్‌కు కలెక్టర్ అభినందనలు

కరీంనగర్:జూలై 13 (తెలంగాణ వాణి)



చిన్న వయస్సులోనే తెలుగు,ఆంగ్ల భాషల్లో ద్విభాషా పాటలు, కవితలు రచించి అంతర్జాతీ య స్థాయిలో గుర్తింపు పొందిన జవహర్ నవోదయ విద్యాలయం,చొప్పదండి విద్యార్థి వర్షిత్ సనమల్లను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం అభినందించారు.పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌కు చెందిన వర్షిత్ సనమల్ల తన సాహిత్య ప్రతిభతో వరల్డ్‌వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.చిన్న వయస్సులోనే సృజనాత్మక రచనలతో విశేష ప్రతిభ కనబరిచి జిల్లాకు,రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకురావ డం అభినందనీయమని కొనియాడారు.తెలుగు,ఆంగ్ల భాషల్లో పాటలు,కవితలు రచించిన ప్రతిభకు గుర్తింపు గా 2026 జూన్ 4న వరల్డ్‌వై డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి ప్రశంసా పత్రం అందుకోవడం వర్షిత్ సాధించిన అరుదైన విజయమని పేర్కొన్నారు. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా వర్షిత్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేసి, భవిష్యత్తులో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ బ్రహ్మానంద రెడ్డి, వర్షిత్ తల్లిదండ్రులు ప్రేమ్ కుమార్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఉభయ జిల్లాల జుట్టు ఎంపిక



కొత్తగూడెం, జూలై 13 (తెలంగాణ వాణి)

కొత్తగూడెంలోని సి ఆర్ క్లబ్ స్విమ్మింగ్ పూల్ లో రాష్ట్రస్థాయి ఈత పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేసినట్టు ఉభయ జిల్లాల స్విమ్మింగ్ సెక్రటరీ హనుమంతరాజుఒక ప్రకటన తెలియజేశారు.గ్రూప్ ఏ-పి . వరప్రసాద్ ఏ .సాయి కార్తీక్ జే .అజయ్ జే లలిత్ సాయిగ్రూప్ బి-ఎం .హరీష్ .సిహెచ్ శివ కార్తికేయ బి . శ్రీ నాగచైతన్య కే. నిరజ్ పి .నోయల్ విన్సెంట్ కే .మదన్ ఎస్ .విష్ణువర్ధన్‌గ్రూప్ సి- సిహెచ్ మోక్ష చంద్రశేఖర్ ఆర్. ప్రతీక్ సింగ్ జి. హాషిత్ సాయి పి హర్షిత్ చరణ్, ఎన్ .ధనుంజయ్ వి . మనీష్ ఎం.తోషన్ వి. దేదీప్యసాయిగ్రూప్ డి-జి .మాన్విక్ ఏ . స్నేహిత్ ఎం. కేతన్ కె .లిఖిల్ పి .భవిష్ సిహెచ్ .శ్రీధయి సిహెచ్ .కృష్ణవేణి కృతిక టి. లక్ష్మి హయాతి సిహెచ్ .జాన్విక ఈ క్రీడాకారులందరూ ఈనెల 18 19 తేదీల్లో జరగబోయే రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో పాల్గొన్న నున్నట్లు ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

# గురుకులానికి కేటాయించిన ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ వేయాలని కలెక్టర్‌కు పేరెంట్స్ కమిటీ వినతి

పెద్దపల్లి:జులై 13 (తెలంగాణ వాణి)



సుల్తానాబాద్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల మరియు జూనియర్ కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బందెల రాజశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.గురుకుల పాఠశాల శాశ్వత భవన నిర్మాణం కోసం సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 29లో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించినప్పటికీ,ప్రస్తుతం కొందరు వ్యక్తులు ఆ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.ప్రస్తుతం గురుకుల పాఠశాల తాత్కాలిక భవనంలో కొనసాగుతోందని,భవిష్యత్తు లో విద్యార్థుల ప్రయోజనాల ను దృష్టిలో ఉంచుకుని కేటాయించిన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా తక్షణమే భూమి చుట్టూ స్టీలు ఫెన్సింగ్ లేదా రక్షణ కంచె ఏర్పాటు చేయాలని జిల్లా పాలనాధికా రిని కోరారు.అలాగే గురుకుల పాఠశాలకు భూమి కేటాయి స్తూ జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాల ప్రతిని కూడా వినతి పత్రానికి జతచేసినట్లు తెలి పారు. విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందిం చి ప్రభుత్వ భూమిని పరిరక్షిం చే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షుడు లంక దాసరి భాస్కర్,ప్రధాన కార్యదర్శి గుండేటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పానుగం టి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# బిఎంఎస్ నేత రవిని సత్కరించిన మంత్రి కిషన్ రెడ్డి

## - సింగరేణిలో బిఎంఎస్ అభివృద్ధికి కృషి చేయాలని సలహా

కొత్తగూడెం సింగరేణి, జూలై 13 (తెలంగాణ వాణి)



బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కొత్త గూడెం ఏరియా ఉపాధ్యక్షులు మొగిలి పాక రవిని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఘనంగా పట్టు శాలువతో సత్క రించారు. సోమవారం సింగరేణి భరోసా యాత్ర పేరుతో బిజెపి నిర్వహించిన పర్యటన సందర్భంగా కొత్తగూడెం క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మొగిలి పాకను సత్క రించారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో త్వరలో జర గనున్న గుర్తింపు సంఘం ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బిఎంఎస్‌ను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బిఎంఎస్ నాయకుడు మొగిలిపాక మాట్లాడుతూ రోజురోజుకు ఆర్థికంగా దిగజారి పోతున్న సింగరేణి సంస్థకు తాడిచెర్ల-11 బొగ్గు బ్లాక్ ను సింగరేణికి కేటాయించడం సరైన నిర్ణయమని కొనియాడారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి హోదాలో కృషి చేసి సంస్థ ను తెలంగాణకే తలమానికంగా నిలపాలని కోరారు.

# ఫోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ళు కఠిన కారాగార శిక్ష

కొత్తగూడెం, జూలై 13 (తెలంగాణ వాణి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఫోక్సో కేసులో నిందితుడు ఎదునూరి వీరయ్యపై నేరం రుజువుకావడంతో, భద్రాద్రి కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఎస్. సరిత సోమవారం తీర్పు వెలువరించారు. నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 10,000 జరిమానా విధించారు.కేసు వివరాల ప్రకారం, 2025 జూన్ 10న పాల్వంచ మండలం రెడ్డిగూడెం శివారు ప్రభాత్ నగర్‌లో నివాసముంటున్న ఆరు సంవత్సరాల బాలికను అదే గ్రామానికి చెందిన ఎదునూరి వీరయ్య లైంగికంగా వేధించాడు. ఈ ఘటనపై బాలిక తల్లి పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి సబ్ ఇన్‌స్పెక్టర్ బి. సురేష్ కేసు నమోదు చేశారు.తదుపరి పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ దర్యాప్తు చేపట్టి, సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసి, దర్యాప్తు పూర్తి అనంతరం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా కోర్టు మొత్తం 13 మంది సాక్షులను పరీక్షించింది. సమర్పించిన సాక్ష్యాధారాల ఆధారంగా నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించి కోర్టు పై విధంగా శిక్ష విధించింది.ఈ కేసులో ప్రభుత్వ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి వాదనలు వినిపించారు. కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్. వీరభద్రం, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఆర్. వేణు కేసు విచారణలో సమన్వయం చేసి సహకరించారు.

# సింగరేణికి తాడిచర్ల-2 కేటాయింపు శుభ పరిణామం

## ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ మారుపేర్లు, ఇంటి స్థలాల సమస్యల పరిష్కారానికి కృషి

కొత్తగూడెం సింగరేణి, జూలై 13 (తెలంగాణ వాణి)



కొత్తగూడెం ఏరియాలోని వీకే కోల్ మైన్స్ వద్ద సోమవారం ఐ ఎన్ టీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు.ఐ ఎన్ టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్ సూచనల మేరకు ఫీట్ కార్యదర్శి గోపు కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కొత్తగూడెం ఏరియా ఐఎన్ టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిచర్ల-2 బొగ్గు బ్లాకును సింగరేణికి కేటాయించడం మంచి పరిణామమన్నారు. దీనికోసం ఐఎన్ టీయూసీ జాతీయ నాయకులు సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారని, ముఖ్యమంత్రి పలుమార్లు కేంద్ర మంత్రులు, ప్రధాని నరేంద్ర మోడీకి వివరించి బ్లాకు తెప్పించారని తెలిపారు. 2013లోనే అప్పటి యూపీఏ ప్రభుత్వ హయాంలో తాడిచర్ల-2 బ్లాకులను సింగరేణికి ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.మారుపేర్ల సమస్యపై కమిటీ సభ్యుల సూచనల మేరకు త్వరలో పరిష్కారం లభిస్తుందని, యూనియన్ ఒత్తిడి మేరకు ఈ జులై నెలలోనే మెడికల్ బోర్డు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. గత నెలలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కొత్తగూడెం ఏరియాలోని ఇంటి స్థలాల సమస్యను వివరించామని, ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు.ఈ కార్యక్రమంలో భూటిక రాజేశ్వరరావు, జీదుల రాజేశ్వరరావు, విప్లవ కుమార్, పోషం శ్రీనివాస్, భీముడు, కృష్ణమోహన్, రాజశేఖర్, భరత్, దుర్గా సింగ్, లక్ష్మణ్ రాజు, కలవల శ్రీనివాస్, శ్రీధర్, రాజేంద్ర ప్రసాద్, మొయినుద్దీన్, కాగితపు శ్రీనివాస్, వసంతరావు, కొలుగూరి వెంకటస్వామి, హనుమంతు, రహీమ్, అబ్దుల్ రెహ్మాన్, రామకృష్ణ, పిచ్చయ్య, శ్రవణ్, మదసు శ్రీనివాస్, మామిడి లక్ష్మీనారాయణ, మామిడి వెంకటేశ్వర్లు, నవీన్, బాబురావు, తోకల రామస్వామి, కనకం కుమార్, గాధల ఈశ్వరయ్య, బొక్క శ్రీనివాస్, ఆర్ వి జీ చారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



కొత్తగూడెం, జూలై 13 (తెలంగాణ వాణి)

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 53వ డివిజన్ లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం పిల్లల్లో నులిపురుగుల సమస్యను నివారించేందుకు ముఖ్యమైన ఆరోగ్య కార్యక్రమంగా చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, యువతకు అల్బెండాజోల్ మాత్రను ఉచితంగా అందజేశారు. నులి పురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు ఏర్పడవచ్చుని, అందువల్ల ఈ కార్యక్రమం ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. వారి శారీరక, మానసిక వికాసాన్ని మెరుగుపరచడం జరుగుతుం దన్నారు. ఆరోగ్యవంతమైన బాల్యం నులిపురుగులకు దూరం. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో ప్రతి అర్హత కలిగిన చిన్నారికి అల్బెండాజోల్ మాత్ర అందేలా సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది .ఈ యొక్క కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ బండి నరసింహారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్ , ఏఎన్ఎం సూపర్వైజర్ శారద , ఏఎన్ఎం అన్నపూర్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్ కార్యాలయం





ఖమ్మం...జూలై :13 ఖమ్మం జిల్లా బ్యూరో (తెలంగాణ వాణి):-

సైబర్ నేరాలను అరికట్టడానికి, డిజిటల్ భద్రతను పటిష్టం చేయడానికి టెక్నాలజీ అత్యంత అవసరమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. సైబర్ నేరాల నియంత్రణ, దర్యాప్తులో అత్యాధునిక సాంకేతికత,డిజిటల్ ఫోరెన్సిక్స్, జాతీయ సైబర్ నేరాల నివేదన పోర్టల్,మనీ రిస్టోరేషన్ పోర్టల్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మెకానిజం పోర్టల్ సమన్వయ పోర్టల్, చట్టపరమైన అంశాలపై పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం పోలీస్ శిక్షణ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... సైబర్ ప్రమాదాలను ఎదుర్కోవడానికి బలమైన విధానపరమైన సమన్వయం అవసరమని అన్నారు. సైబర్ నేరగాళ్లు సాంకేతికతను వాడుకుని నేరాలకుపాల్పడుతున్నారని,అదే సాంకేతికతతో వారి ఆట కట్టించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సైబర్ భద్రతను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లావ్యాప్తంగా సైబర్ క్రైం కేసుల దర్యాప్తు,స్పందన, ఎన్ఫోర్స్మెంట్ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి అధునాతన సాంకేతికతలు అవసరమని అన్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్న వారిలో ఎక్కువ మంది విద్యాధికులే ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం,సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్ పాల్గొన్నారు...

# సమస్యలను పరిష్కరించే దాక పోరాటం

## పోరాటాలతోటే సమస్యల పరిష్కారం

## ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఈసూఫ్





పాల్వంచ, (తెలంగాణ వాణి)

అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్ల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ నేతృతంలో భద్రాచలం నుండి మొదలైన పాదయాత్ర రెండో రోజు పాల్వంచ మండలం పెద్దమ్మ తల్లి దేవస్థానం నుండి ప్రారంభమైనది. కేశవపురం బస్టాండ్ సెంటర్ నుండి సాగిన పాదయాత్రకు అంబేద్కర్ సెంటర్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయి బాబా, ఉప్పు శెట్టి రాహుల్, 44వ డివిజన్ కార్పొరేటర్ విషంశెట్టి విశ్వేశ్వరరావు ఘన స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. తిరిగి పాదయాత్రను నవభారత్ సెంటర్ కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగు నరసింహారావు అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సాయి ఈశ్వరి, కరుణకుమారి, రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ సీతామహాలక్ష్మి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి అరుణ, గోనె మని మువ్వా లక్ష్మి కుమారి, కంచర్ల జములయ్య, మల్లికార్జున్ కైసర్, షాహిన్ పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ క్రీడల్లో 6వ బెటాలియన్ జోరు

## కరాటే, వెయిట్ లిఫ్టింగ్‌లో స్వర్ణాలు కైవసం

## క్రీడాకారులను అభినందించిన ఏడీజీపీ

## సంజయ్ కుమార్ జైన్



లక్ష్మీదేవిపల్లి, జూలై 13 (తెలంగాణ వాణి)

మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్‌లో నిర్వహించిన 5వ తెలంగాణ పోలీస్ క్రీడా పోటీల్లో లక్ష్మీదేవిపల్లి మండలం లోని 6వ బెటాలియన్ చాతకొండకు చెందిన పోలీసు క్రీడా కారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి స్వర్ణ, రజత పతకాలు సాధించారు. పోలీసు కానిస్టేబుల్ పి.సి 894 టి. ప్రణీత్ కరాటే విభాగంలోని వివిధ వ్యక్తిగత విభాగాల్లో రెండు స్వర్ణాలు, ఒక రజత పతకం సాధించారు. పోలీసు కానిస్టే బుల్ పి.సి 881 కె. నవీన్ వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ విభాగాల్లో మూడు స్వర్ణ పతకాలు అందు కున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను తెలం గాణ స్పెషల్ పోలీస్ ఏడీజీపీ శ్రీ సంజయ్ కుమార్ జైన్ అభి నందించారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ పాల్గొని మరింత పేరు తెచ్చుకోవాలని వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా 6వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ పి.సి.వి. రమణ మాట్లాడుతూ, క్రీడాకారుల కృషి, పట్టుదల, అంకిత భావం ఇతర సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలు స్తుందన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించి తెలంగాణ పోలీసుకు, బెటాలి యన్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెరు గుతాయని, విధి నిర్వహణలో క్రీడల పాత్ర కీలకమని తెలి పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు హెచ్. అబ్దుల్ రషీద్, కె. శంకర్, బి. మరియదాసు, ఏ.వి. రమ ణయ్య, ఆర్.ఐలు జె. లెనిన్ బాబు, సి.హెచ్.వి. శ్రీనివాస రెడ్డి, జి.వి. రామారావు, బి. జానయ్య, ఆర్.ఎస్.ఐలు మరియు బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొని పతక గ్రహీతలను అభినందించారు.

# ఎస్ఐఆర్ నమోదుకు లోతువాగులో హెల్ప్ సెంటర్ ఏర్పాటు





లక్ష్మీదేవిపల్లి, జూలై 13 ( తెలంగాణ వాణ)

మండలంలోని లోతువాగు గ్రామంలోని మోకాళ్ళ గుంపు, పడిగ గుంపు లలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం గా అమలు చేసేందుకు ప్రత్యేక హెల్ప్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటరు నమోదు, వివ రాల మార్పులు, అభ్యంతరాల దాఖలు తదితర అంశాలకు సంబంధించిన ఫారాలను రాసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హెల్ప్ సెంటర్‌ను సందర్శించి తమ దరఖాస్తులను సమర్పిం చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలో తమ వివరాలను సరిచేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్ర మంలో లోతువాగు ఉపసర్పంచ్ యాకూబ్ పాషా,3వ వార్డు మెంబర్ మోకాళ్ళ ఝాన్సీ రాణి, జీపీఓ వెంకటేశ్వర్లు,సీపీఐ నాయకులు ఈసం రాము, పడిగ ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శులు పసుపులేటి కృష్ణ, తుమ్మల వెంకట్, బి ఎల్ ఓ తాటి ప్రసాద్, తదితరులు పాల్గొని ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.

# వి ఓ ఏ ల సమస్యలు పరిష్కరించండి

## సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు

## పిట్టల అర్జున్ డిమాండ్



అశ్వరావుపేట ఆర్సిజూలై 13(తెలంగాణ వాణి ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట ఐ కె పి వి ఓ ఏ లుగా అనేక ఏళ్ళుగా గ్రామీణ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా మహిళా సం ఘాలను బలో పేతం చేస్తూ ప్రభు త్వ లక్ష్యాల సాధనలో కీలక పాత్ర వహిస్తున్న వివోఏల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. వివోఎలా సమస్యలు పరిష్కరించాలని ఆసంఘంరాష్ట్ర పిలుపులో భాగంగా స్థానిక ఐకెపి కార్యాలయంలో అకౌంటెం ట్ భానుకి వినతి పత్రం సోమవారం అందజేశారు. ఈ సం దర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చే ముందు వివోఏల స మస్యలు పరిష్కరిస్తామని 1800 0 వేతనం పెంచుతామని వాగ్దా నం మాటలకు పరిమితమైందని అన్నారు. సెర్ఫ్ నుండి ఇచ్చిన సర్కులర్ ప్రకారం గ్రామ సంఘం నుండి వేతనాలు పెంచాలని ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్ నెట్ సౌ కర్యం కల్పించాలని10 లక్షల రూ పాయల సాధారణ భీమా ఆరోగ్య భీమాసౌకర్యాలు కల్పించాలని ఆన్లైన్ పనివిధానాన్నిరద్దు చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ము రహరి రఘు వివో ఎ లా సంగం మండల నాయకులు ధనలక్ష్మి జ్యోతి ,శ్రీలత, ధమయంతి, వెం కటమ్మ ,పద్మ ,రోజా ,వరలక్ష్మి, సుశీల ,పుణ్యవతి ,తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణకు సర్ మాత్రమే సరైనమార్గం

## ఐఎన్ టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్

## యువత, కొత్త ఓటర్లు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని పిలుపు

కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)



ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగ బద్ధమైన హక్కు అని, దానిని పరిరక్షిం చుకోవాలంటే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడు తప్పనిసరిగా పాల్గొనాలని కొత్త గూడెం ఏరియా ఐఎన్ టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ ఒక ప్రకట నలో తెలిపారు. ఎస్ ఐ ఆర్ లో పేరు నమోదు చేసుకోకపోతే లేదా అవసర మైన వివరాలను సమర్పించకపోతే భవి ష్యత్తులో ఓటరు జాబితాలో పేరు లేకుండా పోయే అవకాశం ఉందని తెలిపారు. దీంతో ఎన్నికల్లో ఓటు వేసే హక్కును కోల్పోయే ప్రమాదం ఉంటుందని హెచ్చరిం చారు. 18 సంవత్సరాలు నిండిన యువత వెంటనే ఓటరుగా నమో దు చేసుకోవాలని, ఇప్పటికే ఓటరు జాబితాలో ఉన్నవారు తమ వివరాలను పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి స్వచ్ఛమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా ఎంతో అవసరమని పేర్కొన్న రజాక్, ప్రజలందరూ అవగాహనతో ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొని ఇతరులను కూడా చైతన్యపరచాలని విజ్ఞప్తి చేశారు.

# అశ్వారావుపేటలో పిచ్చికుక్క బీభత్సం

## బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు







అశ్వరావుపేట ఆర్సి జూలై 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వా రావుపేట పట్టణంలో పిచ్చి కుక్క బీభత్సం సృష్టించి ఎనిమిది మం దిపై దాడి చేయడంతో వారు గాయపడ్డారు. గాయపడిన బాధి తులను స్థానికులు వెంటనే ప్రభు త్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలుసు కున్న బీఆర్ఎస్ నాయకులు కా సాని పద్మ చంద్రమోహన్‌తో పాటు 14వ వార్డు కౌన్సిలర్ డా. ఉదయ జ్యోతి ప్రభుత్వ ఆసుప త్రికి వెళ్లి బాధితులను పరామ ర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, అవసరమైన చికిత్సను అందిం చాలని కోరారు. బాధితులు త్వర గా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కు టుంబసభ్యులకుధైర్యంచెప్పారుఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, అశ్వారావుపేట పట్టణంలో వీధి కుక్కల సమస్యను నియం త్రించేందుకు సంబంధిత అధికా రులు తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలనిప్రజల భద్రతకు ప్రాధా న్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# వేలానికి సిద్ధంగా ఉన్న బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలి

## సింగరేణి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

## కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందించిన టీబీజీకేఎస్ నాయకులు టీబీజీకేఎస్ నాయకులు కొప్పుల, రాజిరెడ్డి, కాపు కృష్ణ

కొత్తగూడెం సింగరేణి, జూలై 13 (తెలంగాణ వాణి)



ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థ పరిధిలో వేలానికి సిద్ధంగా ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థకే కేటాయించాలని టీబీజీకేఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి కొత్తగూడెం పర్యటనకు వచ్చిన సందర్భంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ( టీబీజీకేఎస్ ) రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ నేతృత్వంలో వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా సింగరేణి సంస్థ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, అధ్యక్షులు రాజిరెడ్డి వినతిపత్రాన్ని అందించారు. ముఖ్యంగా సింగరేణి పరిధిలోని శ్రావణపల్లి, కే.కే.6 యూజీ మైన్, మణుగూరు డీప్ సైడ్ బ్లాక్ తో సహా వేలానికి సిద్ధంగా ఉన్న అన్ని బొగ్గు బ్లాక్ లను సింగరేణి సంస్థకే అప్పగించాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఇప్పటికే ప్రైవేట్ కేటాయింపుల్లో కొనసాగుతున్న కోయగూడెం-111, సత్తుపల్లి-111 బ్లాకులను గతంలో ప్రైవేట్ సంస్థలు కేటాయించడం జరిగిందని తెలిపారు. గతంలో ప్రైవేట్ సంస్థల కేటాయించిన కేటాయించిన నిర్ణయాన్ని రద్దుచేసి సదరు బ్లాక్ లను తిరిగి సింగరేణికి అప్పగించాలని వారు ఆ వినతిపత్రంలో కోరారు. పర్యావరణ, అటవీ అనుమతులను త్వరితగతిన ఇప్పించాలని కోరారు. సింగరేణి ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల( పి ఎస్ యు ఎస్ ) స్థాయి ప్రాధాన్యతతో పరిగణలోకి తీసుకొని పెండింగ్ లో ఉన్న పర్యావరణ, అటవీ అనుమతులను త్వరితగతిన మంజూరు చేయించాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. టీజీ జెన్కో, టి జి పి సి సి, టీజీ ట్రాన్స్కో సంస్థల నుండి సింగరేణి కి రావలసిన సుమారు రు. 57వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కమిటీ నిర్వహించిన సైట్ విసిట్, సి ఎస్ ఆర్ కుంభకోణాలపై జరిగిన విచారణ నివేదికలను బహిర్గతం చేయాలని కోరారు. అదేవిధంగా బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేగాక ఎన్ సి డబ్ల్యూ ఏ వేతన కమిటీని తక్షణమే ఏర్పాటు చేయించాలని పేర్కొన్నారు. అలాగే కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొత్త బొగ్గు వేతన ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇతర రాష్ట్రాల్లోని బొగ్గు గనులను వేలం ప్రక్రియ లేకుండానే సింగరేణి సంస్థకు కేటాయించేందుకు వీలుగా అనుకూల నిర్ణయం తీసుకోవాలని ఆ వినతిపత్రంలో కోరారు. 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలలో బొగ్గు ఉత్పత్తి సుమారు 93.73 మిలియన్ టన్నుల ఓవర్ రిపోర్టింగ్ అయిందని వివరిస్తూ బొగ్గు నిల్వలు గణాంకాల్లో జరిగిన అక్రమాలు వెలుగులోకి తీసుకురావాలని తెలిపారు. అంతేకాకుండా పన్ను చెల్లింపుల్లోని అవకతవకలపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో ( సిట్ ) విచారణ జరిపి భాగ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో కార్మిక ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర కార్మిక శాఖ ద్వారా తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఆ వినతిపత్రంలో కోరారు. కొత్తగూడెం ఏరియాలోని వీకే సీఎం లో సింగరేణి ఉద్యోగులతో బొగ్గు వెలుగు తీయించాలని కోరారు. అయితే సింగరేణి సంస్థ భవిష్యత్తు, కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తాము అందించిన వినతి పత్రంలోని అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు కొసన వీరభద్రం, ఏరియా ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీనివాస్, గడప రాజయ్య తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగులు ఎదుర్కొన్న సమస్యలపై కొప్పుల ఈశ్వర్ గౌరవ అధ్యక్షులు, రాజిరెడ్డి అధ్యక్షులు ఆదేశాల మేరకు వినతిపత్రం అందజేయడం జరిగింది. వినతి పత్రంలోని అంశాలు. 1) బొగ్గు బ్లాకుల కేటాయింపు: శ్రావణపల్లి, కె.కె. 6 యు.జి. మైన్, మణుగూరు డిప్ సైడ్ బ్లాక్ తో సహా,వేలానికి సిద్ధంగా ఉన్న అన్ని బొగ్గు బ్లాకులను సింగరేణి సంస్థకే కేటాయించాలి. 2) ప్రైవేట్ కేటాయింపుల రద్దు: కోయగూడెం- మరియు సత్తుపల్లి- బొగ్గు బ్లాకులను గతంలో ప్రైవేట్‌సంస్థలకు కేటాయించిన నిర్ణయాన్ని రద్దు చేసి, ఆ బ్లాకులను తిరిగి సింగరేణి సంస్థకే కేటాయించాలి. 3) పర్యావరణ మరియు అటవీ అనుమతులు: సింగరేణి ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ()స్థాయి ప్రాధాన్యతతో పరిగణనలోకి తీసుకుని, పెండింగ్లో ఉన్న పర్యావరణ మరియు అటవీ అనుమతులనుత్వరితగతిన మంజూరు చేయాలి. 4)బకాయిల వసూలు: టి.జి. జెన్కో () మరియు టి.జి. పి.సి.సి () / సంస్థల నుండి సింగరేణికి రావాల్సిన సుమారు 57,000 కోట్ల రూపాయల బకాయిలనువెంటనే చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలి. 5)విచారణ నివేదికల వెల్లడి: బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కమిటీ నిర్వహించిన సైట్ విజిట్ మరియుసి.ఎస్.ఆర్ () కుంభకోణాలపై జరిగిన విచారణ నివేదికలను బహిర్గతం చేయాలి. బాధ్యులైన వారిపైకఠిన చర్యలు తీసుకోవాలి. 6)వేతన సవరణ: ఎన్.సి.డబ్ల్యూ.ఏ () వేతన కమిటీని తక్షణమే ఏర్పాటు చేసి, కార్మికుల సంక్షేమాన్నిదృష్టిలో ఉంచుకుని కొత్త బొగ్గు వేతన ఒప్పందాన్ని ( ) త్వరగా పూర్తి చేయాలి. 7) ప్రత్యేక కేటాయింపులు: ఇతర రాష్ట్రాల్లోని బొగ్గు గనులను వేలం ప్రక్రియ లేకుండానే, సింగరేణి సంస్థకుకేటాయించేందుకు వీలుగా అనుకూల నిర్ణయం తీసుకోవాలి. 8) ఉన్నత స్థాయి దర్యాప్తు: 2023-24 మరియు 2024-25 ఆర్థిక సంవత్సరాలలో బొగ్గు ఉత్పత్తి (సుమారు93.73 మిలియన్ టన్నుల ఓవర్ రిపోర్టింగ్) మరియు బొగ్గు నిల్వల గణాంకాల్లో జరిగిన అక్రమాలు, పన్నుచెల్లింపులలోని అవకతవకలపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో () విచారణ జరిపి, బాధ్యులపై చర్యలుతీసుకోవాలి. 9. ట్రేడ్ యూనియన్ ఎన్నికలు: సింగరేణిలో కార్మిక ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు, కేంద్ర కార్మిక శాఖద్వారా తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాలి. 10. కొత్తగూడెం ఏరియా లోని లో సింగరేణి ఉద్యోగులతో బొగ్గు వెలికి తీపించాలి. సింగరేణి సంస్థ యొక్క భవిష్యత్తును మరియు కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, పైన పేర్కొన్నఅంశాలపై మీరు సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాము. వినతి పత్రం అందజేసిన వారిలో కూసాన వీరభద్రం సెంటర్ వైస్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లు తుమ్మ శ్రీనివాస్, గడప రాజయ్య ఉన్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana

మంగళవారం । 14 । జూలై । 2026

## నులిపురుగుల నివారణకు మందులు పంపిణీ



అశ్వారావుపేట ఆర్ సిజూలై 13(తెలంగాణ వాణి ప్రతినిధి )
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేం దుకు వైద్యశాఖ అధికారులు ఆ ల్బెండజోల్ మాత్రలు విద్యార్థుల కు ఇచ్చారు.అశ్వరావుపేట మం డలంలోని నారం వారి గూడెం ప్ర భుత్వ పాఠశాలలో సిహెచ్ఓ వర లక్ష్మి ప్రధానోపా ధ్యాయులుపి చం ద్రశేఖర్ లుఆధ్వర్యంలో సుమా రుగా150 మంది విద్యార్థులకు ఆల్బెంజోల్ మాత్రలు మింగించా రు.అనంతరం విద్యార్థులు పరిశు భ్రత గాఉండటానికి చేతులుశు భ్రపరచు కునే కార్యక్రమాన్ని నిర్వ హించారు. విద్యార్థుల్లో నులిపు రుగులు నివారణ చర్యలు విద్యార్థులుయొక్కవ్యాధినిరోధక మరి యురక్తహీనత కాకుండాఉండ టానికి మాత్రలు విద్యార్థులకు ఉ పయోగకరంగా ఉంటాయని వై ద్యాధికారులుతెలిపారు.మలబద్ధకం నివారించి విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఈ కార్యక్ర మంలో వైద్య సిబ్బంది సి హెచ్ ఓ వరలక్ష్మి, కేవిఎంఎం బాలమ్మ, ఆశ కార్యకర్త దమయంతి, ప్రధానోపా ధ్యాయులు పి చంద్రశేఖర్, ఉపా ధ్యాయులు ఆశిక్ అలాని,ఎస్ రవి,మంగమ్మ బి.శ్రీనివాసరావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరుద్ర నక్షత్రం శివాలయాల్లో ప్రత్యేక పూజలు



అశ్వరావుపేట ఆర్సి జూలై 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంసోమవారం,మాసశివరాత్రి, ఆరుద్ర నక్షత్రం కలిసిరావడంతో భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అశ్వ రావుపేట పట్టణంలోని కోనేరు వీధి లో కొలువైయున్న శివాల యం అన్నపూర్ణ విశ్వేశ్వర స్వా మి ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాల్లో శివో హం,ఓంనమశివాయ అంటూ మారుమోగిన శివాలయాలు ఆరుద్ర నక్షత్రం, మాసశివరాత్రి పర్వదినం ఒకేసారి రావడం ఆ లయం సోమవారం భక్తజన సం దోహంతో కళకళలాడింది. తెల్లవా రుజాము నుంచే భక్తులు స్వామి వారికిఅభిషేకాలుజరిగినవి పాలు తేనె పెరుగు నెయ్య పంచదార చె రుకురసం గంధంవిభూది పసుపు కుంకం పుష్పాలు పల్లారసాలతో స్వామివారికి అభిషేకాలు12 గం టల వరకు జరిగినవి తదనంత రంఅన్నప్రసాద కార్యక్రమం జరి గిందిస్వామివారిని దర్శించుకు నేందుకు భక్తులు బారులు తీరా రు.ఉదయాన్నే ఆలయానికి చేరు కుని శివలింగానికి ప్రత్యేక పూజ లు,అర్చనలు చేశారు రుద్రాభి షే కం,విశేష అర్చనలు నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆలయ గురు స్వామి చల్లా బద్రీ నారాయణ మాట్లాడుతూచతుర్దశి, ఆరుద్ర నక్షత్రం కలయిక సోమవారంనా డు రావడం అత్యంత పవిత్రమైన యోగమని,శివలింగార్చన బిల్వ దళసమర్పణఓంనమఃశివాయ జపం చేయడం విశేష పుణ్యఫలా లను ప్రసాదిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వివిధ పత్రిక మీడియా ప్రతినిధులు

### కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గొడ్ల ప్రభాకర్



తల్లాడ, జూలై 13 (తెలంగాణ వాణి):
తల్లాడ మండల కేంద్రంలో తెలుగు బాప్టిస్ట్ చర్చి పాస్టర్. మేకల ప్రసాదరావు సలోమి దంపతుల కనిష్ఠ కుమార్తె వధువు చిరంజీవి.మేకల లలిత (హెప్సీబా) వివాహం. ఎర్రుపాలెం మండలం (గోసవీడు) రామన్నపాలెం గ్రామ వాస్తవ్యులు నంద్రు ఆనందరావు కమలమ్మ దంపతులు ప్రథమ కుమారుడు వరుడు చిరంజీవి. నంద్రు ప్రదీప్ కుమార్ తో శనివారం వరుని స్వగృహం రామన్నపాలెం గ్రామంలో వైభవంగా జరిగింది.ఆదివారం ఉదయం వధువు స్వగృహం తల్లాడలో రిసెప్షన్ వేడుక ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ రిసెప్షన్ వేడుకకు అన్నారు గూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మీ దాంపత్య జీవితం పిల్లాపాపలతో ఉన్నతమైన స్థితిలో గడపాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ రిసెప్షన్ వేడుకలో ఆయన వెంట ప్రవేట్ టీచర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా నాయకులు ఐ. రామారావు,ప్రముఖ తెలుగు దినపత్రిక తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రతినిధి నారపోగు ప్రసాద్ బాబు,తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. యాకూబ్,మండల రిపోర్టర్లు జి.శ్రీనివాస్, ఇస్నపల్లి బాబురావు, తెలంగాణ వాణి రిపోర్టర్ గొడ్ల నరసింహారావు,బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఇస్నపల్లి చిన్న కృష్ణ,జి.హర్ష తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి తల్లి దీవించు గోదావరి జలాల రాకతో రైతుల కళ్ళల్లో ఆనందం

### సీతారామ రాజీవ్ లింక్ కెనాల్ స్ఫూర్తి దాత తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు

తల్లాడ, జులై 3(తెలంగాణ వాణి):



సీతారామ రాజీవ్ లింకు కెనాల్ ద్వారా గోదావరి జలాలు వచ్చిన సందర్భంగా తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మంత్రి తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఏనుకూరు రాజీవ్ లింకు కెనాల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా సీతారామ రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా లక్ష 25 వేల ఎకరాలకు నీరందడం ద్వారా రైతులు ఆనందం వ్యక్తం చేశారు. గోదావరి జలాల్ రావడానికి పట్టుదలతో కృషి చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. గోదావరి జలాలు రావడానికి కృషి చేసిన జిల్లా మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్థానిక శాసన సభ్యురాలు మట్టా రాఘమయి దయానంద్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అధికారుల సమస్యలపై సత్వరమే సానుకూల నిర్ణయం తీసుకోండి

### సింగరేణి యాజమాన్యానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు

కొత్తగూడెం సింగరేణి, (తెలంగాణ వాణి)
సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సుమారు 2,200 మంది అధికారులకు సంబంధించిన సమస్యల పరిష్కారంపై వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. కోల్ ఇండియా సంస్థల మాదిరిగా సింగరేణి అధికారుల వేతన సవరణ, పర్ఫార్మెన్స్ రిలేటెడ్ పేమెంట్ ( పి ఆర్ పి) అమలుకు సంబంధించి అధికార సంఘం నాయకులు చేసిన విజ్ఞప్తులను ప్రాధాన్యంగా పరిగణించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఇటీవల ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చొరవతో తాడిచర్ల-2 బ్లాక్‌కు మైనింగ్ లీజు మంజూరు కావడంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పోషించిన కీలక పాత్రకు కృతజ్ఞతలు తెలుపుతూ సింగరేణి అధికార సంఘం నాయకులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా అధికారులకు సంబంధించిన వివిధ సమస్పలను త్వరగా పరిష్కరించేలా సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయాలని ఆయనను కోరారు.ఈ విజ్ఞప్తులపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం ఉదయం సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ (పర్సనల్ అండ్ ఫైనాన్స్) గౌతమ్ పోట్రుతో సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం సింగరేణి అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇంధన భద్రతను అందించడంలో సింగరేణి కార్మికులు, అధికారులు విశేష కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అధికారుల్లో ఎలాంటి అసంతృప్తి నెలకొనకుండా వారి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికార సంఘం నాయకులతో చర్చించి వారికి భరోసా కల్పించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఎలాంటి జాప్యం లేకుండా రానున్న రెండు నుంచి మూడు నెలల్లో అధికారుల విజ్ఞప్తులపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. అదే విధంగా, మారుతున్న ప్రపంచీకరణ పరిస్థితులు, పెరుగుతున్న పోటీని దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తి, విక్రయాల్లో సింగరేణి పోటీతత్వాన్ని మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణిని బహుముఖ రంగాల్లో విస్తరించి అంతర్జాతీయ స్థాయి సంస్థగా తీర్చిదిద్దేందుకు అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ దిశగా అధికార సంఘం నాయకులు కూడా అధికారుల్లో సానుకూల దృక్పథం, కార్యోన్ముఖత పెంపొందించేలా కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు.ఉప ముఖ్యమంత్రికి సింగరేణి అధికార సంఘం నాయకుల కృతజ్ఞతలు తెలిపారు.సింగరేణి సుస్థిర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని కొత్త బొగ్గు బ్లాక్‌ల సాధనకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సింగరేణి అధికార సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు కృతజ్ఞతలు తెలిపారు.ఇటీవలే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర



మార్కను కలిసి తమ సమస్యలను వివరించామని, దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి సత్వరమే పరిష్కరించాలని యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయడంపై వారు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి అభివృద్ధి, విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి అధికారుల తరఫున సంపూర్ణ మద్దతు అందిస్తూ, సంస్థ పురోగతి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

కొత్తగూడెం, జూలై (తెలంగాణ వాణి)
వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు జూలై 10న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం విద్యార్థుల నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. స్థానిక రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు వందలాది మంది విద్యార్థులతో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగక్రిష్ణ , పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు బుర్ర వీరభద్రం , పీడీఎస్ యు జిల్లా కార్యదర్శి మునిగెల శివప్రశాంత్ , ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ , పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి దుగ్గం ప్రణయ్ మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ విద్యా విధానం పేరుతో విద్యను కార్పొరేటీకరణ, కాషాయీకరణ దిశగా నడిపిస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధులు తగ్గించడం, విద్యా రంగాన్ని ప్రైవేటీకరణ చేయడం, ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలను నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యారంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమి, ఖాళీ పోస్టుల భర్తీ లేకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్




షిప్‌ల విడుదలలో జాప్యం, హాస్టళ్లలో సరైన సౌకర్యాల లేమి, మెస్ ఛార్జీల పెంపు చేయకపోవడం వంటి సమస్యలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల కుదింపు, విలీన నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని,ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. అంతేగాక అవసరమైన చోట కొత్త పాఠశాలలు ప్రారంభించి, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అక్రమ ఫీజులు వసూలు చేయడం, పుస్తకాలు, యూనిఫాంలు, షూస్, టైలు, బెల్టు తదితర వస్తువులను పాఠశాలలే మార్కెట్లు అన్నట్లుగా విక్రయించడం ద్వారా తల్లిదండ్రులను దోచుకుంటున్నా ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా రంగ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను నిలిపివేయాలనీ, ప్రభుత్వ విద్యాసంస్థలకు తగిన నిధులు కేటాయించి బలోపేతం చేయాలనీ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అన్ని ఖాళీ అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ, అక్రమ ఫీజులు, బలవంతపు పుస్తకాలు,యూనిఫాంల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలనీ, హాస్టళ్లు, మెస్, తాగునీరు, పరిశుభ్రత తదితర మౌలిక సౌకర్యాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాల భర్తీని వేగవంతం చేయాలనీ డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం జూలై 10న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మాదాసు అఖిల్, రవీందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తరుణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వినయ్ , సంజయ్ , పీడీఎస్ యు నాయకులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వాసవీ క్లబ్స్ జిల్లా వి106ఎ ద్వితీయ క్యాబినెట్ సమావేశం

అశ్వరావుపేట ఆర్సి జూలై 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వరావుపేట నియోజకవర్గం భద్రాచలం లోని ఐస్ మేజిక్ ఫం క్షన్ హాల్లో జిల్లా వి106ఎ గవర్నర్ చారుగుళ్ళ శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా క్యాబినెట్ సమావేశం నిర్వ హించడం జరిగింది ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్అంతర్జాతీయ కార్యదర్శి అడ్మినిస్ట్రేషన్ శ్రీదర్శి శ్రీనివాస్ గుప్తా హాజరయ్యారు.ఈ సం దర్భంగా జిల్లాలోని క్లబ్‌లు చేసిన సేవా కార్యక్రమాలు, ప్రగతిని మరియు జిల్లా అంతటా ప్రతిష్టాత్మకంగా ని ర్వహించిన డాన్ టు డస్క్ సేవా కార్యక్రమాలను వివరించి ఆయా క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ను, కోశాధికారి కారులను ప్రత్యే కంగా అభినందించారు.అలాగే రీ జియన్ చైర్మన్ లను, జోన్ చైర్మెన్ లను అభినందించారు. ముఖ్య అతిథిశ్రీదర్శి శ్రీనివాస్ గుప్తా మా ట్లాడుతూ సభ్యులు నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని సేవలు చేయడానికి 24 అందుబాటులో ఉండాలని, జిల్లా వి106 ఎసేవా కార్యక్రమాల్లో ముం దుండాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా విచ్చేసిన వాసవి గవర్నింగ్ బోర్డు సభ్యులు డాక్టర్ కాంతారావు, రీ జన్ చైర్మన్ సింధు,బోర్ల పుల్లారా వు, గుమ్మడవల్లి శ్రీనివాస్, దోస పాటి వెంకటేశ్వరరావు,గెల్లా కృష్ణ వేణి,జజ్జూరి శ్రీనివాస పులి కొండ శ్రీనివాస్ జిల్లా క్యాబినెట్ ప్రధాన కార్యదర్శి అడ్మినిస్ట్రేషన్ చింతల వినోద్ కుమార్,దారా మల్లికార్జు నరావు మాజీ ఐపిసి ఇంటర్నేష నల్ వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి శి వకుమార్,జిల్లా క్యాబినెట్ ప్రధా న కార్యదర్శి సర్వీసెస్ రేపాక ధ నుంజయ రాజా మనోహర్ రీజ న్ చైర్మన్ పాకోరి కృష్ణ ప్రసాద్ జో న్ చైర్మన్ ధూపగుండ్ల వీర రాఘ వులు,సమయ మంతుల మోహా న్ గంగాధర్,బచ్చురవి, తూపు గుంట్ల శ్రావణి,





కుమార్ రాజా, జోన్ చైర్మన్ మహాత్మా ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ జల్లపల్లి దేవరాజు అం తర్జాతీయ వాసవీ క్లబ్స్ ఎక్జిక్యూ టివ్ సభ్యులు, అంతర్జాతీయ వాసవీ క్లబ్స్ సమన్వయ కర్తలు, జిల్లా ఆఫీసర్ లు, రీజియన్ చైర్మ న్ లు, జోన్ చైర్మెన్ లుజిల్లా లోని క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యద ర్శులు, కోశాధికారులు మరియు సీనియర్ వాసవి సభ్యులు తది తరులు పాల్గొన్నారు

## నిలోఫర్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే



అశ్వరావుపేట ఆర్సి జూలై 13 (తెలంగాణ వాణి ప్రతినిధి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అశ్వారావుపేట నియోజకవర్గం, ములకల పల్లిమండల కొత్త గంగారంగ్రామానికి చెందినసోడేలక్ష్మి చైత్రను అశ్వ రావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ వ్య క్తిగతంగా కలసి పరామర్శించి, ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా లక్ష్మి చైత్ర ఆరోగ్య పరిస్థితి,అందుతున్న వైద్యం గురించి డాక్టర్లతో మాట్లాడి, ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వారికి సూ చించారు.అశ్వారావుపేట నియో జకవర్గం నుంచి వచ్చే ఇలాంటి అనారోగ్య బాధితులందరికీ మం చిచికిత్స అందేలా చూడాలన్నారు. అలాగే సర్జరీలు అవసరం ఉన్న వారందరికీ ప్రభుత్వంద్వారా ఎల్ ఓసి జారీచేసి,ఉచితంగా ఆపరేష న్లు జరిపించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ఎన్ఎస్పీ కాలువ భూమీ ఆక్రమణ

### ఉపాధి హామీ మొక్కల నాటకంలో వెలుగులోకి వచ్చిన భూ ఆక్రమణ

### కాలువ రక్షిత ప్రాంతంలో పామాయిల్ మొక్కలు

### సెలవు రోజున మొక్కల నాటకంపై అనుమానాలు

### ఎన్ఎస్పీ కాలువ భూ ఆక్రమణపై అధికారుల పరిశీలన

### పామాయిల్ మొక్కలను పీకివేసిన అధికారులు

### వెలుగులోకి వచ్చిన ఆక్రమణ ఆనవాళ్లు

### విచారణ చేపట్టాలని స్థానికుల డిమాండ్

ఏన్కూర్ : జూలై 13 ( తెలంగాణ వాణి ):
ఏన్కూరు మండల పరిధిలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు (ఎన్ఎస్పీ) ప్రధాన కాలువకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ రక్షిత భూమి ఆక్రమణకు గురైందనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఉపాధి హామీ పథకం కింద కాలువ గట్లపై మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది.స్థానికుల సమాచారం ప్రకారం, ఎన్ఎస్పీ ప్రధాన కాలువకు ఆనుకుని



ఉన్న రక్షిత ప్రాంతంలో ఇటీవల సీతారామ ప్రాజెక్టు పనుల కోసం మట్టిని తరలించడంతో సుమారు నాలుగు ఎకరాల మేర భూమి చదునుగా మారింది. అనంతరం కాలువకు ఆనుకుని ఉన్న ఈ ప్రభుత్వ భూమిలో పామాయిల్ మొక్కలు నాటినట్లు గుర్తించారు. ప్రభుత్వ రక్షిత ప్రాంతంలో ఈ విధంగా సాగు చేపట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది.స్థానికుల ఆరోపణల ప్రకారం, ఆదివారం సెలవు రోజున ఆక్రమణ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రైతు పామాయిల్ మొక్కలు నాటించినట్లు చెబుతున్నారు. అనంతరం సోమవారం రోజున ఉపాధి హామీ పథకం కింద కాలువ గట్లపై మొక్కలు నాటే కార్యక్రమం కోసం అధికారులు అక్కడికి వెళ్లిన సమయంలో ఈ విషయం వారి దృష్టికి వచ్చింది.సంఘటనా స్థలాన్ని డీఈ కే ఆనంద్, ఏఈ పూనంచంద్,ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, ఏపీవో సూరయ్య,లస్కర్ పరిశీలించారు. పరిశీలన సందర్భంగా కాలువ రక్షిత ప్రాంతంలో నాటిన కొన్ని పామాయిల్ మొక్కలను తొలగించారు. ఆ ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పండ్ల మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అయితే కాలువ రక్షిత ప్రాంతంలో పామాయిల్ మొక్కలు నాటే వరకు సంబంధిత శాఖల అధికారుల దృష్టికి ఈ విషయం ఎందుకు రాలేదనే ప్రశ్నలు స్థానికులు లేవనెత్తుతున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత కలిగిన శాఖలు తరచూ పర్యవేక్షణ నిర్వహిస్తున్నప్పటికీ ఇంత పెద్ద స్థాయిలో భూమి వినియోగంలో మార్పులు ఎలా జరిగాయనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి కాలువ సరిహద్దులు, భూ రికార్డులను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని స్థానికులు కోరుతున్నారు. విచారణలో ప్రభుత్వ భూమి ఆక్రమణ జరిగినట్లు తేలితే ఆక్రమణకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు, ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంటారా, చట్టపరమైన చర్యలు ఉంటాయా అనే అంశాలపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది.ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
మంగళవారం । 14 । జూలై । 2026

# పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే దేశ అభివృద్ధికి పునాది..

## మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత..మధిరలో ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం





**మధిర జూలై :13 (తెలంగాణ వాణి):**
పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మధిర పట్టణంలోని టీవీఎం స్కూల్,మరియు ఇల్లందులపాడులో పాఠశాల లో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత,వైద్య సిబ్బందితో కలిసి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందులను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ,పిల్లల ఎదుగుదలకు, వారి శారీరక,మానసిక వికాసానికి నులిపురుగుల నివారణ ఎంతో అవసరమని అన్నారు. పాఠశాల స్థాయిలో పిల్లలు తరచుగా ఎదుర్కొనే రక్తహీనత వంటి సమస్యలను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మందు వేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు ఆమె వివరించారు. కలుషితమైన ఆహారం,నీరు మరియు అపరిశుభ్రమైన అలవాట్ల వల్ల పిల్లల కడుపులో నులిపురుగులు చేరి,వారిలో ఎదుగుదల లోపాలు,అలసట మరియు రక్తహీనతకు దారితీస్తాయని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి పిల్లల ఆరోగ్య అంశాలపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో దెందుకూరు పిహెచ్సి వైద్యులు డాక్టర్ పృథ్వీ నాయక్,ఆరోగ్య శాఖ సిబ్బంది,ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రామనాథం,సూర్యదేవర కోటేశ్వరరావు, కౌన్సిలర్ నకిరికంటి రాజేశ్వరి,చిన్నారుల తల్లిదండ్రులు,తదితరులు,పాల్గొన్నారు...

# రొయ్యూరు గ్రామంలో మహిళా గ్రామసభ



**- గ్రామాభివృద్ధిలో స్థానిక ప్రభుత్వ నిర్ణయాలలో మహిళలు క్రియాశీల భాగస్వాములు కావాలి**

**- రొయ్యూరు గ్రామ సర్పంచ్ కావిరి అర్జున్**

**ఏటూరునాగారం,జులై13(తెలంగాణ వాణి):**
ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మహిళలందరికీ ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది అనంతరం సభలో సర్పంచ్ అర్జున్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధి కోసం నిర్వహించే ప్రత్యేక సమావేశమని సాధారణ గ్రామసభ జరగ డానికి ముందే లేదా ప్రత్యేకంగా మహిళల కోసం ఈ సభను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు .మహిళా గ్రామసభకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుకోవాలని అన్నారు మైహిళాలు నిర్ణయాధికారంలో భాగస్వామ్యం: గ్రామాభివృద్ధిలో మరియు స్థానిక ప్రభుత్వ నిర్ణయాలలో మహిళల క్రియాశీల భాగస్వాములు కావాలని స్వేచ్ఛగా సమస్యలను పంచుకోవడం: పురుషుల ఆధిపత్యం ఉండే సాధారణ సభల్లో మాట్లాడలేని మహిళలు, ఇక్కడ తమ సమస్యలను నిస్సంకోచంగా వ్యక్తపరచవచ్చుఅని అన్నారు మహిళా సాధికారత: గ్రామీణ మహిళల్లో రాజకీయ చైతన్యం, సామాజిక అవగాహన పెంపొందించడం. చర్చించే ముఖ్యమైన అంశాలు ఆరోగ్యం మరియు పోషకాహారం: గర్భిణీలు, బాలింతలలో రక్తహీనత నివారణ, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, మరియు మహిళల సాధారణ ఆరోగ్య సమస్యలపై చర్చించుకోవచ్చుని తాగునీరు మరియు పారిశుధ్యం గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణం, నీటి కొరత నివారణ, మరియు ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడం. మహిళల భద్రత బాల్య వివాహాల నిరోధం, గృహహింస, మరియు గ్రామంలో మహిళల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలు. ఉపాధి మరియు ఆర్థిక సహాయం: మహిళా స్వయం సహాయక సంఘాల (మహిళా సంఘాలు) బలోపేతం మరియు ప్రభుత్వ పథకాల లభ్యత. నిర్వహణ మరియు తీర్మానాలుసమక్షం చేయడం జరిగింది

# యూరియా కొరత లేదు.. ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలి

## చారకొండలో ఎరువుల నిల్వలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**నాగర్‌కర్నూల్, జూలై 13 (తెలంగాణ వాణి):**
జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులకు అవసరమైన మేరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. సోమవారం చారకొండ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి యూరియా నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, ఎరువుల పంపిణీలో ఎదురవుతున్న సమస్యలు, మొబైల్ యాప్ పనితీరుపై ఆరా తీశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా ఎరువుల పంపిణీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరికి బదులుగా తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, జీవామృతం వంటి ప్రకృతి ఆధారిత పద్ధతులను అనుసరించాలని చెప్పారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

## - ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, జిల్లా బ్యూరో జూలై- 13: (తెలంగాణ వాణి):-**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ప్రజలు గ్రామ జనాభా అధికంగా ఉన్నందున తమ గ్రామానికి రెండవ రేషన్ దుకాణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన అమర్లపూడి వసంత రాణి తాను ఇంటర్ చేశానని,ఖాళీగా ఉన్న ప్రీ ప్రైమరీ ఆయా పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకోగా మెరిట్ లిస్ట్ లో పేరు ఉన్నా కూడా పోస్ట్ రాలేదని,ఆయా పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలం గొల్లగూడెంకు చెందిన జి. సురేష్ తన కుమారుడు గుండ్ల సాత్విక్ కు వైరా బీసీ మహాత్మ జ్యోతి బాపూలే స్కూల్ నందు సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,ఆర్సిఓ బీసీ సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన డి.ఉపేంద్ర తనకు బ్లాక్ ఫంగస్ వచ్చి కంటిచూపు పోయిందని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీపీఎం, సదరంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డికి జేఏసీ వినతి





**కొత్తగూడెం, జూలై 13 (తెలంగాణ వాణి):**
తెలంగాణ రాష్ట్ర ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్మలై అంజి రెడ్డిని కలిసి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు పులి లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, హెల్త్ ఇన్సూరెన్స్, మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజ్ మార్కులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల శ్రమ దోపిడీ ఆందోళనకరమని, ఏజెన్సీల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందజేశామని, జీతాల సకాల చెల్లింపు, ప్రమాద బీమా అమలు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బోనగిరి రవికిరణ్, ఎల్పుల సుధాకర్, కార్తీక్, మౌలిష్, శ్రీనివాస్, పార్థు, వెంకట్రావు, సురేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# డీఈఓను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్

## ప్రజావాణిలో ఫిర్యాదు.. డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన



**నాగర్‌కర్నూల్, జూలై 13 (తెలంగాణ వాణి):**
జిల్లా విద్యాశాఖలో తీవ్ర నిర్లక్ష్యం నెలకొందని ఆరోపిస్తూ జిల్లా విద్యాధికారిని (డీఈఓ) వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్, ఎంఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, యూఐఎస్ఎఫ్, బీసీ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి అనంతరం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలో, ప్రభుత్వ ఉత్తర్వుల అమలులో, కేజీబీవీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో డీఈఓ పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల విక్రయాలు, కస్తూర్బా పాఠశాలల్లో అవకతవకలు, ఫిర్యాదులపై నిర్లక్ష్య వైఖరిపై సమగ్ర విచారణ జరిపి డీఈఓపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరసనలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బుక్కాపురం మహేష్, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబు, యూఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డేగ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చారకొండ కేజీబీవీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## విద్యార్థినులతో ముచ్చట

## విద్యా ప్రమాణాలు, మెనూ అమలుపై ఆరా



**నాగర్‌కర్నూల్, జూలై 13 (తెలంగాణ వాణి):**
చారకొండ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, తరగతి గదులు, హాస్టల్, పరిశుభ్రత, తాగునీరు, వసతి, భోజన ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థినులతో ముచ్చటించారు. తొమ్మిదో తరగతి విద్యార్థినులను జీవశాస్త్రానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అభ్యాస స్థాయిని అంచనా వేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందుతున్నదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడిన కలెక్టర్, వెనుకబడిన విద్యార్థినులకు ప్రత్యేక శిక్షణ అందించి విద్యా ప్రమాణాలు మెరుగుపర్చాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, వసతి, పోషకాహార సౌకర్యాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఉమా, ప్రత్యేక అధికారి మంజుల, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

## - రెండో విడతలో అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలి

## కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**నాగర్‌కర్నూల్, జూలై 13 (తెలంగాణ వాణి):**
చారకొండ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, నిర్మాణ పురోగతిపై ఆరా తీశారు. నిర్మాణంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటించి, నిజమైన అర్హులైన నిరుపేద కుటుంబాలకే ఇళ్లు మంజూరు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. లబ్ధిదారులకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తూ పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ ఉమా, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్**

**ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఉచిత బీమా అమలు చేయాలని విజ్ఞప్తి**

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌కు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వినతిపత్రం**



**నాగర్‌కర్నూల్, జూలై 13 (తెలంగాణ వాణి)**
జిల్లాలో జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ.. జర్నలిస్టులు ప్రభుత్వంప్రజల మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఎండనక, వాననక విధులు నిర్వర్తిస్తూ ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ, వారి సంక్షేమం విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ జర్నలిస్టులు ప్రాణాలను సైతం పణంగా పెట్టి పనిచేశారని, ఉద్యమం సందర్భంగా, అనంతరం కూడా పలువురు జర్నలిస్టులు మృతి చెందినప్పటికీ వారి కుటుంబాలకు తగిన భరోసా, సంక్షేమం అందలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి జర్నలిస్టులకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని పేర్కొన్నారు. ఇటీవల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల్లో ఒకే యూనియన్‌కు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించడం వల్ల అనేక మంది జర్నలిస్టులకు అన్యాయం జరుగుతోందని, అన్ని జర్నలిస్టు సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రధాన డిమాండ్లు: అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను త్వరితగతిన జారీ చేయాలి. అక్రిడిటేషన్ కమిటీల్లో అన్ని జర్నలిస్టు సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలి. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జారీ చేసి, రూ.10 లక్షల ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, గృహాలు వెంటనే మంజూరు చేసి ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి. రాత్రి విధులు నిర్వహించే మహిళా జర్నలిస్టులకు కార్యాలయం నుంచి ఇంటి వరకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉచిత ఆర్టీసీ, మెట్రో పాసులు అమలు చేసి, రైల్వే పాసులను పునరుద్ధరించాలి. చిన్న పత్రికల జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలి. మీడియా స్వేచ్ఛను పరిరక్షిస్తూ జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ, కౌన్సిల్ సభ్యుడు రామచందర్, జిల్లా అధ్యక్షుడు ఏ. పరిపూర్ణం, జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వెంకటస్వామి, కోశాధికారి బాదం పరమేశ్వర్, ఉపాధ్యక్షుడు సయ్యద్ షఫీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్ హాదేకర్, కమిటీ సభ్యులు కాలూరి శ్రీనివాసులు, మల్లేష్, భాను ప్రకాష్‌తో పాటు జిల్లాలోని పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

